

## ప్రపంచ దోమల దినోత్సవం

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 20**

నంద్యాలలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మధు నర్సింగ్ కాలేజి విద్యార్థులతో సి చంద్రశేఖర్ రావు జిల్లా మలేరియా అధికారి వారు సమూహ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో విద్యార్థులకు అవగాహన కలిపిస్తూ(వరల్డ్ దోమల దినోత్సవం) ప్రతి సంవత్సరం ఆగస్టు 20న నిర్వహించబడుతుంది.ఈ రోజును 1897 ఆగస్టు 20న సర్ రోనాల్డ్ రాస్ ఆడ దోమల ద్వారా మలేరియా జ్వరం మనుషులకు వ్యాప్తి జరుగుతుందని కనుగొన్న విషయాన్ని గుర్తుచేసుకుంటూ నిర్వహిస్తారు.మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా మెదడు వాపు వ్యాధి, బోధకాలు వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగి ఉండాలని.దోమల నివారణే వ్యాధుల నివారణ అని.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించటం....ప్రతి శుక్రవారం డ్రై పాటించి నిల్వ నీటిని తొలగించాలని ప్రజల్లోకి తీసుకెల్లి అవగాహన కల్పించటం....దోమతెరలు, రిపెల్లెంట్లు వంటి రక్షణ చర్యలు పాటించాలని తెలుపటం....జ్వరం వచ్చినప్పుడు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని...ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది.ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్, వెంకటేశ్వర రెడ్డి ఎస్.యు. ఓ, మరియు మగ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా | తిరుపతి | చిత్తూరు | వై.ఎస్.ఆర్. కడప

# బీసీలకు రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానం చారిత్రాత్మకం

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 20**

టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్
చంద్రబాబు,పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలైన బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఏవిఆర్ ప్రసాద్ వెల్లడించారు.
గురువారం ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ, 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.గత వైకాపా ప్రభుత్వ హయాంలో బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిన విషయాన్ని ఏవిఆర్ ప్రసాద్ గుర్తు చేశారు. దీనివల్ల బీసీ వర్గాలకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు.వైకాపా ప్రభుత్వ హయాంలో బీసీల కోసం 56 కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్లను నియమించినప్పటికీ, వాటికి తగిన నిధులు, విధులు, అధికారాలు కల్పించకపోవడంతో అవి ఆశించిన స్థాయిలో పనిచేయలేకపోయాయని ఆయన అన్నారు. కేవలం పదవులు ఇవ్వడం మాత్రమే కాకుండా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, అధికారాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అసెంబ్లీలో కూటమి ఎమ్మెల్యేలందరూ ఏకగ్రీవంగా 34 శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపడం బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.బీసీల రాజకీయ సాధికారతకు 34 శాతం రిజర్వేషన్లు కీలకమైన అడుగు అని, బీసీల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తులో మరింత బలమైన రాజకీయ ప్రాతినిధ్యానికి దోహదపడతాయని ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురం కు చెందిన పార్టీ



సామాన్య కార్యకర్త, బీసీ కులానికి చెందిన దళవాయి రమాదేవిని గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యురాలిగా ఎంపిక చేయడం బీసీల పట్ల తెలుగుదేశం పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత కు నిలువుటద్దంగా నిలిచిందని ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు.

# రైతులకు తాగు సాగు నీటి పోరాటం కోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం...



**శ్రీశైలం పెన్ పవర్ ఆగస్టు 20**

తెలంగాణ నీటి దోపిడీని చంద్రబాబు అడ్డుకోలేకున్నారు....
ఓటుకు నోటు కేసు లో దొరికి చంద్రబాబు అమరావతికి మకాం మార్చారు...శ్రీశైలం నుండి నీటిని విడుదల చేసి రాయలసీమ రైతాంగాన్ని ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

విజ్ఞప్తివర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాయలసీమ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవడానికి శ్రీశైలం ప్రాజెక్ట్ నుండి వెలుగోడు, గోరుకల్లు, అవుకు మరియు మైలవరం రిజర్వాయర్లకు వెంటనే నీటిని విడుదల చేయాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల రైతులతో నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. తాగునీరు, సాగునీరు అందించేందుకు చేపట్టిన కార్యాచరణ ప్రణాళికపై రైతుల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడిన ముఖ్య అంశాలు:శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 857 అడుగుల మేర నీటి నిల్వలు ఉండి, 110 టీఎంసీల నీటితో ప్రాజెక్టు నిండుగా ఉన్నప్పటికీ దిగువకు నీరు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రైతులు నీటికై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం ఆరుతడి పంటలను కాపాడుకోవడానికి, పశువుల తాగునీటి ఖీఅవసరాలు తీర్చడానికైనా ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం ఎడమ గట్టు నుంచి రోజుకు 4 టీఎంసీల నీటిని తరలిస్తూ, దాదాపు 15 ప్రాజెక్టులకు నీటిని ఇస్తున్నా ఏపీ ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎంతో చేసుకున్న చీకటి ఒప్పందం వల్లే రాయలసీమకు ఈ నీటి కష్టాలు వచ్చాయని విమర్శించారు. ప్రధానంగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, శ్రీశైలం నుండి దిగువ రిజర్వాయర్లకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన పలువురు రైతు నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# అధ్యక్షా... డయాలసిస్ రోగుల సేవలకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

## “ ఎమ్మెల్యే డా,, నెలవల విజయశ్రీ “

**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 20**

అధ్యక్షా... మన కూటమి ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్లతో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అనేక సేవలు అందిస్తున్నామని అమరావతి రాజధాని లో జరిగిన శాసనసభ సమావేశంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల.విజయ శ్రీ ప్రజల సమస్యలపై గళం వినిపించారు. గురువారం ఆమెకు అవకాశం ఇచ్చిన జీరో అవర్లో ప్రధాన అంశంగా ప్రజల ఆరోగ్యం పైవివరించారు. అధ్యక్ష సూళ్లూరుపేట నియోజకవర్గంలో అత్యధికంగా 180 మంది డయాలసిస్ రోగులు సుదూర ప్రాంతాలైన నెల్లూరు, తిరుపతి, చెన్నై పట్టణాలకు ప్రయాణించలేక అనేక సమస్యలకు గురవుతున్నారని అన్నారు. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకుని సూళ్లూరుపేట పట్టణంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయగలరని ఆరోగ్యం శాఖ మంత్రి దృష్టికి తెస్తున్నామని తెలిపారు. పులికాట్ తీర ప్రాంత ప్రజలతోపాటు, పరిశ్రమలు ఉన్న గ్రామాల ప్రాంతాల్లోని మరికొందరు కిడ్నీ వ్యాధిగ్రస్తులుగా మారుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎందరో యుక్త వయస్సు ఉన్న వారుకూడా కార్డిక్ అరెస్టుఅను గుండె సంబంధ వ్యాధితో ఆకస్మికంగా మరణిస్తున్నారని, వాటిపై అవగాహన కలిగించి ప్రాథమిక చికిత్సగా సి పి ఆర్ చేసే విధానాలను అవగాహన రూపంలో గ్రామీణ ప్రజలకు తెలియపరచాలని కోరారు. మన ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు వైద్యం అందిస్తూ, సీఎంఆర్ఎఫ్ పథకం నుండి ఆసుపత్రి ఖర్చులను ఆర్థికపరంగా



ఆదుకుంటున్నామని తెలియజేశారు.

# గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని అడ్డుకొని పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**పెళ్లకూరు,పెన్ పవర్, ఆగస్టు 20**

పెళ్లకూరు మండలంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి, మాజీ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి గురువారం పునబాక గ్రామంలో తలపెట్టిన గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ఆయన తన కార్యక్రమంలో ఆ గ్రామంలో కొందరితో కలిసి పర్యటిస్తుండగా పోలీసులు అడ్డుకొని అభ్యంతరాలు తెలియజేయడం జరిగింది. పిడి యాక్ట్ ఉంది అధిక భారీ సంఖ్యలో కార్యక్రమాలు తలపెట్టకూడదనే షరతులు ఉన్నాయని కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. కొందరు ఎస్సైలు, పోలీసులు కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా కార్యకర్తలను కొందరిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల చర్యను కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఖండించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిర్వహిస్తున్న గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని ఆదరిస్తున్న ప్రజాధరణ చూసి కూటమి నాయకులు ఓర్చుకోలేక పోలీసు శాఖను పురమాయించి పంపడం ఏమిటని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడు బావ ప్రకటన స్వేచ్ఛ హక్కు కలిగి ఉన్నహక్కులను కూటమి నాయకులు, పోలీసులు భంగం కలిగిస్తున్నారని అన్నారు. పెళ్లకూరు మండలంలో వైకాపా పార్టీకిప్రజాదరణ పెరుగుతుండడంతో, స్థానిక ఎన్నికల్లో ఓటమి భయం పుట్టుకొచ్చి అనేక అడ్డంకులు కలిగిస్తున్నారని విమర్శించారు. మండలంలో వైకాపా, టిడిపి నాయకుల రాజకీయ ఘర్షణలకు మండల ప్రజానీకం ఆందోళనకు గురవుతున్నారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న కార్యకర్తలను స్థానికేతర పోలీస్ స్టేషన్లో ఉంచడం వెనుక ఆంతర్యం ఏమిటని వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా వైకాపా నాయకుడు సత్యనారాయణ రెడ్డి మాత్రం కూటమి ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఈ అరాచపు కార్యకలాపాలు నిదర్శనం అన్నారు. ప్రజలను పలుకరిస్తూ, వారి సమస్యలు



తెలుసుకుంటూ, గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించుకోవడంలో ఏ సమస్యలు ఉన్నాయని, వాటిని అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. వైకాపా నాయకుడు మాత్రం ఇది ప్రజాస్వామ్యం, ప్రజలకు ఏ భంగం వాటిల్లకుండా కార్యక్రమాలు నిర్వహించుకుని అధికారం ప్రతి పౌరునికి ఉందనే భావన వ్యక్తం చేస్తూ శుక్రవారం కూడా పునబాక గ్రామంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించబోనున్నట్లు, రేపటి దినం ఏం జరగబోతుందనే మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# ఎస్పీవై రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 20**

నంద్యాల, ఆగస్టు 20: ఎస్పీవై రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీలో పరిశ్రమ కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా గురువారం పరిశీలించారు.రెవెన్యూ, ఎక్సైజ్, పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్, లేబర్ తదితర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్, పరిశ్రమలో పాటిస్తున్న భద్రతాప్రమాణాలు, గ్రీనరీ, పరిశ్రమ నుంచి వెలువడే బై-ప్రొడక్ట్స్ నిర్వహణ, బై-ప్రొడక్ట్స్ ప్రాసెసింగ్ యూనిట్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలుష్య నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమ నుంచి వెలువడే బై-ప్రొడక్ట్స్‌ను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహిస్తూ, వాటి ప్రాసెసింగ్ మరియు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరిశ్రమ పరిసరాల్లో గ్రీనరీని మరింత పెంచాలని, పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## చిన్నారులకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందజేస్తాం

# -జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి






**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**

చిన్నారులకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందజేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. రిమ్స్ లోని జిల్లా బాల భవిత కేంద్రంలో జిల్లా వైద్యశాఖ వారి ఆధ్వర్యంలో ఎనిమిది లక్షల రూపాయల ఖరీదైన పరికరాలు ఒమేగా రీహబిలిటేషన్ ఫౌండేషన్ బెంగళూరు వారి ఆర్థిక సాయంతో గురువారం చిన్నారులకు ఆర్థోటిక్స్, ప్రాస్థటిక్స్, వీల్ చైర్లు, ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా మానసిక అంగవైకల్యం ఉన్నవారికి అదే విధంగా గుండె జబ్బులు కలిగిన వారికి తగు వైద్య సహకారాలు అందించాలని వైద్యులను కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగవైకల్యం కలిగిన చిన్నారులకు పెన్షన్లు శాంక్షన్ చేయుటకు వారికి వైద్య చికిత్సలు అందించడం, వైద్యులు ఎప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తారని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి బాగిరధి మాట్లాడుతూ ఒమేగా రీహబిలిటేషన్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగవైకల్య విభాగం అడిషనల్ డైరెక్టర్ సువార్త, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిఈఎంఓ నరసింహారావు, జిల్లా బాల భవిత కేంద్రం వైద్యులు, ఫిజియోథెరపిస్ట్ సునీత, జిజిహెచ్ సూపర్ సూపరిండెంట్ డాక్టర్ మాణిక్యరావు, డిప్యూటీసూపరిండెంట్ డాక్టర్ ఎన్ కిరణ్, ఆర్ఎమ్ఓ డాక్టర్ మాధవి లత, జిల్లా ఆర్ బి ఎస్ కే ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి భగీరథ, రిమ్స్ ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ ప్రభాకర్, చిన్నారుల నిపుణులు డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ భాష, డెర్మటాలజిస్ట్ డాక్టర్ ఏడుకొండలు, ఒమేగా రీహాబిలిటేషన్ ఫౌండేషన్ నిర్వాహకులు దినేష్, మేము సైతం ఫౌండేషన్ నిర్వాహకులు జనసేన నాయకులు శ్రీను పాల్గొన్నారు.

# నోటీసుల జారీ అభ్యంతరాల స్వీకరణ వేగవంతంగా పూర్తి చేయాలి - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా తయారీ కొరకు నోటీసుల జారీ, అభ్యంతరాల స్వీకరణ వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన రాజధాని అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు.ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా రూపొందించడానికి ఈనెల 22, 23, 29, 30 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించాలని వివేక్ యాదవ్ సూచించారు. నోటీసుల జారీ ప్రక్రియ అత్యంత వేగంగా పూర్తి చేయాలన్నారు. అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన వెనువంటనే చేపట్టాలన్నారు. ప్రత్యేక స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమాల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు సీఈవో ఢిల్లీ రావు, జిల్లా నుంచి డి ఆర్ ఓ వెంకటరమణ, ఆర్డీవోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల శ్రీ అమ్మవారిశాల నూతన భవన 3 రూముల నిర్మాణానికి 18 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించిన గోళ్ళ రాజేష్..



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 20**

మొదటి విడతలో 5 లక్షల చెక్కును అందించిన గోళ్ళ రాజేష్..నంద్యాల పట్టణంలోని స్థానిక బంగారు అంగళ్ళ పరిసర ప్రాంతంలో వెలసిన వైష్యుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంకు భవనాసి వాసు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు గోళ్ళ రాజేష్ ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేష్ కు దేవస్థాన ప్రధాన అర్చకులు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో పూల గజమాలతో సత్కరించి అమ్మవారి ఆశీర్వచనాలు మంత్రోచ్చారణ లతో వేద పండితులు గోళ్ళ రాజేష్ ను ఆశీర్వచనాలు అందించారు అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలనందించారు.ఈ సందర్భంగా అమ్మవారిశాల దేవస్థానానికి సంబంధించిన నూతన భవన మూడు రూముల నిర్మాణానికి నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్ భారీ ఎత్తున విరాళాన్ని ప్రకటించి మొదటి విడతలో 5 లక్షల విరాళాన్ని వైష్య కుల పెద్దలు భువనాశి వాసు,ఇతర పెద్దల సమక్షంలో 5 లక్షల విరాళ చెక్కును అందించారు.ఈ సందర్భంగా దేవస్థాన పెద్దలు కమిటీ సభ్యులు భవనాశి వాసు ఇతర సభ్యులు గోళ్ళ రాజేష్ ఉదార స్వభావానికి, వారి మంచి మనసుకు అమ్మవారి పై ఉన్న భక్తి ప్రపత్తులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఆ అమ్మవారి ఆశీర్వచనాలు గోళ్ళ రాజేష్ పై ఎల్లప్పుడూ ఉండాలని మూడు రూముల నిర్మాణానికి 18 లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించిన గోళ్ళ రాజేష్ కు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో భవనాసి వాసుతో పాటు పలువురు వైష్య కుల పెద్దలు, కమిటీ సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పాతూరి నాగభూషణం సేవలు చిరస్మరణీయం



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 20**

గ్రంథాలయాల వలనే సమాజంలో చైతన్యం తీసుకురావచ్చని నమ్మిన వ్యక్తి, ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఉండాలని కృషి చేసిన వ్యక్తి, ఆంధ్రదేశంలో అనేకచోట్ల సొంత నిధులతో గ్రంథాలయములకు భవనములు నిర్మించిన వ్యక్తి అని, గ్రంథాలయాల విద్య కోసం, వయోజన విద్య కోసం కృషి చేసిన వ్యక్తి పాతూరి నాగభూషణం అని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమార్ రాజా పేర్కొన్నారు. గురువారంకళాప్రపూర్ణ పాతూరి నాగభూషణం 120వ జయంతి కార్యక్రమంజిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు గ్రంథాలయోద్యమ ప్రముఖులు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమార్ రాజా పాతూరి నాగభూషణం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.పడవలపై ప్రయాణం చేస్తున్న వారికి కూడా పుస్తకములను అందించి వారికి గ్రంథాలయం పట్ల ఆసక్తిని కలిగించిన వ్యక్తి పాతూరి అని, సొంతంగా రచనలు, అనువాదములు చేసి నేడు మనం చదువుకుంటున్న గ్రంథాలయాలకు ఒక ప్రత్యేకమైన రూపాన్ని తెచ్చిన వ్యక్తి అని వారి గురించి కొనియాడారు. తదుపరి ఏపీ గ్రంథాలయ యాప్ గురించి గ్రంథాలయంనకు వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యం. శ్రీనివాసులు, యస్. అనిల్ బాబు, కార్యాలయ సిబ్బంది జి.శ్యాంసన్, టి. కృష్ణవేణీ,వై. మృదుల్ కుమార్, శాఖా గ్రంథాలయాల గ్రంథ పాలకులు ఏ.ప్రసాద్, కె .సత్యనారాయణ, బి. శేఖర్, పాఠకులు పాల్గొన్నారు.ం

# వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగరాదు

## -డిఆర్ఓ వెంకటరమణ

## జిజిహెచ్ లో వైద్యసేవల పరిస్థితి పై డిఆర్ఓ సమీక్ష



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**

జూడాల సమ్మె నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్) ఒంగోలులో వైద్య సేవల పరిస్థితిని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా జి జి హెచ్ లోని వివిధ విభాగాల వైద్యులతో సమావేశం నిర్వహించి, అత్యవసర వైద్య సేవలు, సూపర్ స్పెషాలిటీ సేవలు, క్లినికల్ విభాగాల పనితీరు, సమ్మె నేపథ్యంలో చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. సమ్మె ప్రారంభమైన మొదటి రోజు నుంచే రోగులకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టామని జిజి హెచ్ సూపరింటెండెంట్ డా. ఎస్. మాణిక్యరావు డిఆర్ఓ వెంకటరమణకు వివరించారు. అన్ని క్లినికల్ విభాగాల్లో సేవలను నిరంతరం పర్యవేక్షించేందుకు నోడల్ అధికారులను నియమించి, వారి ద్వారా విభాగాల వారీగా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. ఎస్. మాణిక్యరావు మాట్లాడుతూ జూడాల సమ్మె సమయంలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా రోగులకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు.ప్రత్యేకంగా ఎమర్జెన్సీ, ఐసీయూ, సూపర్ స్పెషాలిటీ, ఇతర కీలక విభాగాల్లో వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని సూపరింటెండెంట్ తెలిపారు. సమ్మె మరింత కొనసాగిన పక్షంలో కూడా రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అదనపు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు ఆసుపత్రి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నామినేని కిరణ్ కుమార్, డా. తిరుపతి రెడ్డి, డా. ప్రభాకర్, డా ఏడుకొండల రావు, సిఎస్ఆర్ఎమ్ఓ డా. మాధవీలత, ఏ ఆర్ ఎంఓ లు డా. సునీల్, డా. లక్ష్మా నాయక్, డా.తేజ, అన్ని విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

# 21,22 న ప్రజలకు అందుబాటులో ఎంపీ మాగుంట



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**

ఈనెల 21, 22 తేదీలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎంపీ కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 21వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 7;30 వరకు ఒంగోలు ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. 22వ తేదీ ఉదయం 8 గంటలకు ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, 10 గంటలకు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారని, 11:30 కి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, 6:30 కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారని, 7:30 కి ఒంగోలు ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయా గ్రామాల నాయకులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో సూచించారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన అదనపు సంచాలకులు సుబ్బారెడ్డి



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 20**

ఒంగోలులోని బండ్లమిట్టలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం అదనపు సంచాలకులు ఎ. సుబ్బారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతి, నమోదు, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.2025 26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం, అలాగే 202627 విద్యా సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యానికి మించి విద్యార్థుల నమోదు సాధించడం పట్ల అదనపు సంచాలకులు సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. కృష్ణకుమారి, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులందరి సమష్టి కృషి, అంకితభావం, సహకారంతోనే పాఠశాల ఇంతటి ఉత్తమ ఫలితాలను సాధించిందని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు జి. కృష్ణకుమారిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సిబ్బంది అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి టి. కిషోర్‌బాబు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యత సోదర భావం.. సామరస్యం వృద్ధి చెందేలా యువత కృషి చేయాలి

## సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ వి రామకృష్ణ

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**




దేశంలో ఐక్యత, సోదరభావం, సామరస్యం పెంపొందించడంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్.వి. రామకృష్ణ సూచించారు.గురువారం సద్భావన దివాస్ సందర్భంగా ఒంగోలు పట్టణంలోని పీవీఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ వి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి "నేషనల్ ఇంటిగ్రేషన్, హార్మనీ అండ్ లీగల్ సర్వీసెస్" అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, స్నేహభావంతో మెలగాలని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండేలా న్యాయ సేవాధికార సంస్థలు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, న్యాయ సహాయం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం, శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. ఆలీ బాబు, లెక్చరర్లు మాధవరావు, విశ్వనాథ్, మాల్యాద్రి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు - స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ పై నేతలు హర్షం - సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం






**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనలో కీలకమైన ముందడుగు అని, బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు ఆలోచించే ప్రజానేత నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పేర్కొన్నారు.గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వారి అభివృద్ధి, సాధికారతకు మరింత బలం చేకూరనుందనీ చెప్పారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ బీసీల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కోసం తీసుకున్న చర్యలు బీసీ వర్గాల హక్కులు, అవకాశాల పరిరక్షణకు నిదర్శనం పేర్కొన్నారు. బీసీ యువతకు రాజకీయంగా, సామాజికంగా ముందుకు వచ్చే కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాచగర్ల వెంకటరావు, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరావు, గేనం సుబ్బారావు, ఒంగోలు నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బలగానీ వెంకటేశ్వరరావు, ఒంగోలు నగర బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డా చంద్రశేఖర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బలగాని వెంకటేశ్వరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ తమ శెట్టి రమాదేవి, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం డైరెక్టర్ టి. అనంతమ్మ, ఆవుల శ్రీను, ఒంగోలు నగర మహిళా అధ్యక్షురాలు పెద్ది శెట్టి వరలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు అంబూరి శ్రీను, తిప్పరమల్లి రవితేజ, బిసి నాయకులు పిలుట్ల సుధాకర్ , అంబటి ప్రసాద్, కుర్రా అయ్యప్ప, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలో యాప్ ద్వారా పరిచయం చేసుకొని దోపిడీకి పాల్పడిన నలుగురు నిందితులు అరెస్ట్...




**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 20**

నిందితుల వద్దనుండి కత్తులు, ఇనుప రాడ్లు, మొబైల్ ఫోన్లు, నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం....

నంద్యాల సబ్ డివిజన్ ఎస్పి సుస్మిత ఐపీఎస్

నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ : 158/2026, యు/స్ 309 (6) బిఎన్ఎస్

- నేరము జరిగిన తేదీ 15. ఆగస్టు 2026
- రిపోర్ట్ తేదీ : 17. ఆగస్టు .2026
- నేరము జరిగిన ప్రదేశము

ఆంజనేయ స్వామి టెంపుల్, నంద్యాల పబ్లిక్ స్కూల్ సమీపంలో, నంద్యాల-కొత్తపల్లి రోడ్డు, నంద్యాల మండలం.

. ముద్దాయిలు :

1). బొల్లేద్దుల పవన్ కుమార్, వయస్సు:21 సం//లు, తండ్రి పేరు: మహాదేవుడు, ఆర్ /ఒ ఐ. సి.బి.ఎస్ కార్యాలయము ఎదురుగా, ఉప్పరిపేట, నంద్యాల టౌన్.

2 ). గుర్రం వెంకట నాగ చరణ్ ఏ చరణ్, వయస్సు: 19 సం///లు, తండ్రి పేరు: మల్లిఖార్జున, ర్ /ఒ కోటవీధి, నంద్యాల టౌన్.

3 ).పసుపులేటి వెంకట ఉమాకాంత్, వయస్సు: 21 సం//లు, తండ్రి పేరు: వెంకట స్వామి,ర్ /ఒ ఉప్పరిపేట, నంద్యాల టౌన్.

4 ).బాల్ శెట్టి హేమంత్, వయస్సు: 19 సం//లు, తండ్రి పేరు: లేట్ శ్రీనివాసులు, ర్ /ఒ ఉప్పరిపేట, నంద్యాల టౌన్.

అరెస్టు చేసిన ప్రదేశం నందమూరి నగర్ వద్ద గల పావు వెంచర్స్ వద్ద.

స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు

1. రెండు కత్తులు,
2. రెండు ఇనుప రాడ్డులు
3. ఫిర్యాది మొబైల్ ఫోన్ ఒకటి
4. ముద్దాయిల మొబైల్ ఫోన్ లు -4
5. నగదు =5800/-
6. హోండా మోటార్ సైకిల్.

నేరం చేసిన విధానం :

పోలో యాప్ ద్వారా పరిచయం, స్పందించిన ఫిర్యాదిని నంద్యాల నుండి కొత్తపల్లి రోడ్డు లోగల గోల్డెన్ ఫంక్షన్ హాల్ వద్ద ఫంక్షన్ ఉందని, అక్కడ కూడా ఫ్రెండ్స్ ఉన్నారని, అక్కడికి పోదాము అని అక్కడనుండి ఆంజనేయ స్వామి గుడి వద్దకు ఫిర్యాదిని 15 ఆగస్టు 2026 వ తేదీన రాత్రి సుమారు 10.30 గంటలకు తీసుకొని వెళ్ళి, అక్కడ ఫిర్యాదిని కత్తులతో బెదిరించి, ఇనుప రాడ్డులతో కొట్టి, 7200/- నగదు మరియు మొబైల్ ఫోన్ లాక్కొని పారిపోయినారు. ఈ సంఘటన నేపథ్యంలో 17. ఆగస్టు .2026 తేదీన రాత్రి 7.00 పీఎం గంటలకు ఫిర్యాది పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వడమైనది.

ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తులో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పి సునీల్ షొరాణ్ ఐపీఎస్ ., ఆదేశాలతో, నంద్యాల ఎస్పి సుస్మిత, ఐపీఎస్ ఆధ్వర్యంలో, నంద్యాల తాలూకా సి.ఐ.ర్ . ఈశ్వరయ్య, ఎస్సైలు గంగయ్య యాదవ్, జఫ్రూలాఖాన్, సురేష్ కుమార్ మరియు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ముద్దాయిలను నందమూరి నగర్ వద్ద గల పావు వెంచర్స్ వద్ద కనుగొని అరెస్ట్ చేయడం జరిగింది.

పై విధంగా పోలో యప్ ఇంకొంత మందిని చేసినట్లుగా చెప్పడం జరిగినది. కానీ ఫిర్యాదులు చేయలేదు. ఆ విధంగా పోలో యాప్ బాధితులు ఎవరైనా ఉన్నచో, తగిన ఫిర్యాదులు ఇస్తే, చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి.

ముద్దాయిలను పట్టుకోవటంలో ప్రతిభ కనబరిచినారు. తాలూకా పోలీసులను ఉన్నతాధికారులు అభినందించడం జరిగినది.

# కరవదిలో దోమల దినోత్సవం

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**



ఒంగోలు రూరల్ మండలం కరవది గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం దోమల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా మలేరియా అధికారి యం.రమేష్ బాబు మాట్లాడుతూ డా. సర్ 'రోనాల్డ్ రాస్' 1897 వ సంవత్సరంలో ఆడ ఎనాఫిలిస్ దోమల ద్వారా మలేరియా సోకుతుందని కనుగొన్నారని చెప్పారు. ఈ చారిత్రక విజయాన్ని గుర్తుచేసుకుంటూ, ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దోమల నియంత్రణ కోసం కీటక జనిత ధింభకాల నిర్మూలన కార్యక్రమంపై ప్రజలకు ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. దోమతెరల వాడకం, నీటి నిల్వల నిర్మూలన వంటి చర్యలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదరపు మలేరియా అధికారి విజయ భాస్కర్, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎ.సాగర్, కరవది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హన్నా కీర్తన, సూపర్వైజర్,ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్ లు, ఫార్మసిస్ట్, ఏ.ఎన్.ఎమ్స్, ఆశా కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు, కళాశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 34 శాతం బీసీ రిజర్వేషన్లపై సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి మండల అధ్యక్షుడు సంచి.కృష్ణయ్య...

## హర్షం వ్యక్తం చేసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు, కార్యకర్తలు...



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 20**



కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను కల్పించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు కు పెళ్ళకూరు మండల అధ్యక్షుడు సంచి.కృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకులు పేరం. రమేష్ నా య ు డ ు , మ ు ఖ్య మ ం త్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ మొదటినుండి వెనకబడిన వర్గాలకు అండగా ఉందని తెలియజేశారు.గత తెలుగుదేశం పార్టీ హయాంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను గత వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి కూటమి పాలనలో తెలుగుదేశం పార్టీ వెనకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు.అలాగే తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందించాలని తెలియజేశారు.వెనకబడిన వర్గాల ప్రజలంతా తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి. కృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకులు పేరం. రమేష్ నాయుడు, నాయుడుపేట ఏఎంసి వైస్ చైర్మన్ కిలారి. గోపియాదవ్ , స్వర్ణముఖి ఆనకట్ట చైర్మన్ దామెర. ప్రసాద్ నాయుడు, చిల్లకూరు ఏఎంసీ చైర్మన్ కె.వి నాయుడు, క్లస్ట ఇంచార్జ్ సిద్దుల నాయుడు,పేరం. మధు నాయుడు, మారాబత్తెన. శ్రీనివాసులు, క్రిస్టమ నాయుడు, పాలచ్చురు.నరేంద్ర యాదవ్, మల్లు.ప్రసాద్, వెంకటసుబ్బయ్య, ఎం. రవి, మెరూమ్.చంద్ర, మారాబత్తిన. గురవయ్య, అక్కపల్లి. సుధీర్ యాదవ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్‌కు పూర్వవైభవం తీసుకొచ్చిన

## కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్

**గుంటూరు: పెన్ పవర్, ఆగస్ట్, 20,**



దేశ చరిత్రలో తొలిసారిగా బ్రాహ్మణుల సంక్షేమం కోసం 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు, కూటమి పెద్దలకు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.
2014 ఆగస్టు 20న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షేమం కోసం తొలిసారిగా రూ.25 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసి, 2026 ఆగస్టు 20 నాటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు.
ప్రస్తుతం క్రెడిట్ సొసైటీ రూ.270 కోట్ల టర్నోవర్‌తో కొనసాగుతోందని, 82 వేల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. సభ్యుల డిపాజిట్లు రూ.77 కోట్లు, సభ్యులకు ఇచ్చిన రుణాలు రూ.112 కోట్లుగా ఉన్నాయని వివరించారు. బ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి ఈ సంస్థ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.20192024 మధ్య బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌కు రావాల్సిన నిధులు, పథకాలు సక్రమంగా అమలు కాలేదని గంగాధర్ విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు.బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ తెలిపారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



**బాపట్ల( పెన్ పవర్),, ఆగస్టు20**

బాపట్ల లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, పరిశుభ్రత, భద్రత, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.తొలుత బాపట్ల తహసిల్దార్ కార్యాలయ రోడ్డులోని సమీకృత గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ పరిసరాలను తనిఖీ చేసిన ఆయన కార్యాలయంలో సిబ్బంది, విద్యార్థుల హాజరు పుస్తకాలను పరిశీలించారు. సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. బాలికల భద్రత దృష్ట్యా వసతి గృహం ముందుభాగంలో ప్రహరీ గోడ నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.
అనంతరం సంజయ్ గాంధీ కాలనీలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, వంటశాల, భోజనశాలను పరిశీలించారు. భోజనశాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.వసతి గృహ ఆవరణలో శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉన్న పాత భవనాన్ని నేలమట్టం చేసేందుకు అనుమతులు కోరుతూ కార్యాలయానికి ఫైల్ సమర్పించాలని సూచించారు. వసతి గృహ ఆవరణలో ఇతరుల వాహనాలను ఎందుకు నిలుపుతున్నారనే విషయంపై వార్డెన్‌ను ప్రశ్నించి, ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు, సిబ్బంది హాజరు పుస్తకాలను పరిశీలించిన కలెక్టర్.. మొత్తం విద్యార్థుల సంఖ్యకు, హాజరుకు మధ్య ఉన్న వ్యత్యాసంపై వార్డెన్‌ను వివరణ కోరారు. వసతి గృహ వార్డెన్ పనితీరు సంతృప్తికరంగా లేదని, విద్యార్థులకు భోజనం సక్రమంగా అందడం లేదని వచ్చిన నివేదికపై కూడా ఆయన ఆరా తీశారు.విద్యార్థులకు అవసరమైన ఆట వస్తువులు, వసతి గృహానికి అవసరమైన ఇతర సామగ్రి వివరాలను సేవా సేతు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన అంశాల ఆధారంగా దాతలకు తెలియజేసి, వారం రోజుల్లోపు వాటిని సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. వసతి గృహ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ఆవరణలో అవసరమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు.వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అమర్ సుబ్బయ్య, బాపట్ల తహసీల్దార్ సలీమా, పురపాలక సంఘ డీఈ కృష్ణారెడ్డి, వసతి గృహాల వార్డెన్లు ప్రమోదిని, నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పేటలో 5 రోజుల పాటు ట్యాంకర్ల ద్వారానే తాగునీటి సరఫరా

### మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 20 :**



చిలకలూరిపేట: పురపాలక సంఘ పరిధిలోని 9 ఎం ఎల్ డి వాటర్ ప్లాంట్ నుంచి కబేళా రోడ్డులోని వాటర్ ట్యాంక్‌కు వెళ్లే ప్రధాన పంపింగ్ పైప్‌లైన్‌ను పూర్తిగా మార్చనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తెలిపారు. సంజీవనగర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వద్ద ఈ పైప్‌లైన్‌కు తరచూ లీకేజీలు ఏర్పడి తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుండటంతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ పైప్‌లైన్ మార్పిడి పనులు పూర్తి కావడానికి సుమారు 5 రోజుల సమయం పడుతుందని కమిషనర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో కబేళా రోడ్డు వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా జరిగే మోమిన్ బజార్, ఇస్లాంపేట, గుర్రాలచావడి, తూర్పుమాలపల్లి, కబేళా బజార్ మరియు పాక్షికంగా రూత్ డైక్మెన్ కాలనీ ప్రాంతాల ప్రజలకు పనులు పూర్తయ్యేంత వరకు మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తామని స్పష్టం చేశారు. పనులు పూర్తయిన వెంటనే నీటి సరఫరా యథావిధిగా పునరుద్ధరించబడుతుందని, అప్పటివరకు పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకుని సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా విద్యార్థులకు ఉచిత అవగాహన కార్యక్రమానికి శ్రీకారం..

- యువతకు అవేర్ నెస్ కల్పిస్తున్న----
  ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి రాజారావు..
- నైపుణ్యాలను పెంపొందించేందుకు నైపుణ్య
  పోర్టల్ వెబ్సైటు లో పేరు నమోదు కు అవగాహన కల్పించిన
- బాపట్ల జిల్లా స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాధవి .

**బాపట్ల:( పెన్ పవర్), ఆగస్టు20 బాపట్ల**









వివిధ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలైన యూపీయస్సీ సివిల్స్ , యస్ యస్ సి..ఆర్ఆర్బీ. బ్యాంక్స్ , ఇన్సూరెన్స్, రీసెర్చ్ ,నవరత్నాల కంపెనీ జాబ్ లు,సైంటిస్ట్ ఉద్యోగాల సమాచారం నోటిఫికేషన్ లు, ఖాళీలు సంఖ్య సిలబస్ ల గురించి ప్రతిసంవత్సరం లక్ష కు పైగా విడుదల అవుతున్న ఉద్యోగ ఖాళీల గురించి నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ బాపట్ల జిల్లా చైర్మన్ శ్రీ భావపురి ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఆవల వెంకటేశ్వర్లు వివరించారు..
బాపట్ల సరస్వతీ మెమోరియల్ బాలికల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ బాలికా విద్యార్థులకు కామర్స్ లెక్చరర్ ఇంఛార్జి ప్రిన్సిపాల్ కలాం ఫిజిక్స్ & కెమిస్ట్రీ లెక్చరర్ ల సహకారం తో ఈ కార్యక్రమం యస్ యమ్ జీ డిగ్రీ కళాశాల లో జరిగింది...
బాపట్ల అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు అసోసియేట్ డీన్ ప్రసూన రాణి ప్లేస్ మెంట్ & ట్రైనింగ్ సెల్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు...
డాక్టర్ సుశీల, డాక్టర్ హైమ జ్యోతి, డాక్టర్ అపర్ణ ల సూచనలతో ఈ కార్యక్రమం అగ్రికల్చర్ కాలేజ్ లో జరిగింది..
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని నైపుణ్యం వెబ్ సైట్ పోర్టల్ తమ పేరు నమోదు చేసుకుని లబ్ధి పొందాలని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజారావు డీఎస్ డీఓమాధవిలు కోరారు..ఇంకా ఈ కార్యక్రమంలో ఎడిఎస్సీడీఓ రవిశంకర్, బాపట్ల స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీస్ సీనియర్ ఉద్యోగి అనీష్ కొన్ని వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు...

# అగ్ని ప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యర్రశీశెట్టి సహాయం అందచేశారు.

**చల్లపల్లి పెన్ పవర్ ఆగస్టు 20**

మండల పరిధిలో పెద్దకళ్లేపల్లి శివారు అన్నవరం గ్రామం (చిల్లపాలెం) ఇటీవల గంజాల సుధాకరరావు- చిన్నమ్మాయి దంపతులు తమ కుటుంబంతో నివసించే పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో హెవీ టార్పాలిన్, వంటపాత్రలు అందచేశారు. అవనిగడ్డ టీచర్స్ ఆధ్వర్యంలో వంట పాత్రలు, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు అందచేశారు. కార్యక్రమంలో మోపిదేవి రెడ్ క్రాస్ ట్రెజరర్ కందుల సీతారామయ్య, ఆర్ఐ విశ్వనాథ్, వీఆర్ఓ జీ.వేణుగోపాలరావు,గ్రామ ప్రముఖులు తుమ్మా లక్ష్మీనారాయణ, తుమ్మా వెంకన్నబాబు, ఉపాధ్యాయులు ఈ.సువర్ణ, అబ్దుల్ హసీనా తదితరులు పాల్గొన్నారు.





## వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు

# డిగ్రీ కళాశాల మంజూరు

- రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు మొట్ట మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల
- 23వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరణ

**బాపట్ల,( పెన్ పవర్) ఆగస్టు 20 :**

బాపట్లలో వినికిడి లోపం ఉన్న ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందని విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు యస్.వెంకటరవనప్ప తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మొట్ట మొదటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బాపట్ల జిల్లా వెదుల్లపల్లి వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నుండి అనుమతి మంజూరు చేసినట్లు విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు తెలిపారని పేర్కొన్నారు. ప్రస్తుత 2026 - 27 విద్యా సంవత్సరంలో 30 సీట్లతో ఏ.ఐ (ఇూ×) సర్టిఫికేషన్ కోర్సుతో బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్ ప్రధాన సబ్జెక్టుగా) కోర్సును అందించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థిని విద్యార్థుల ఈ నెల 23వ తేదీ నుండి దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. వివరాలకు 9000013633/ 9948372899 పోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

## పోక్సో కేసు నిందితుడికి 10 పదేళ్లు జైలు శిక్ష

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 20**

బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి పదేళ్లు జైలు శిక్ష, రూ. 12,000 లు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి కే శైలజ గురువారం తీర్పునిచ్చారు. సింగరాయకొండ మండలం పాకాల గ్రామానికి చెందిన ఎర్రజొన్న చైతన్య (21)అనే వ్యక్తి 2020 నవంబర్ 22న మైనర్ బాలిక మధ్యాహ్న సమయంలో తన ఇంటి వద్ద ఒంటరిగా నిద్రపోతున్న సమయంలో అత్యాచారం చేయగా బాధితురాలు ఫిర్యాదు మేరకు ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. డిఎస్.పి ఎం. ధనుంజేయుడు దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేసి, కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాదారాలతో నిందుతునిపై పలు సెక్షన్ ల క్రింద నేర నిరూపణ చెయ్యడంతో గురువారం పోక్సో కోర్ట్ జడ్జి కె.శైలజ ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష రూ. 12000లు జరిమానా, బాధితురాలకి నష్టపరిహారంగా 2లక్షల రూపాయలు చెల్లించాలని తీర్పునిచ్చారు. పై కేసులో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన అప్పటి డీఎస్పీ ఎం. ధనుంజేయుడు, ప్రస్తుత ఒంగోలు మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్.పి పి.శ్రీధర్, సీఐ వై. నాగరాజు, ఫోక్సో కోర్టు స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు, కోర్టు లైజెన్ ఏఎస్ఐ ఇవి స్వామి, పిసి యల్లమంద, కోర్టు పిసి కె. శ్రీనులను ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# యువకుడి నిజాయితీతో యజమానికి చేరిన రూ.29 వేలు

## రాజీవ్ నిజాయితీని అభినందించిన సీఐ పి రమేష్



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 20 :**

పట్టణంలోని పురుషోత్తపట్నంకు చెందిన ఏలూరి నరేంద్ర గురువారం ఉదయం సుమారు 9.00 గంటల సమయంలో మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా, జేబులో ఉన్న 29,000 నగదు ఆది ఆంధ్ర కాలనీ సమీపంలో ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న బండారపు రాజీవ్ అనే యువకుడు ఆ నగదును గమనించి, ఏమాత్రం దురాశ పడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించారు.
విషయం తెలుసుకున్న సీఐ పి. రమేష్ బాధితుడు నరేంద్రను స్టేషన్‌కు పిలిపించి, రాజీవ్ చేతుల మీదుగానే ఆ 29,000 నగదును తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా రాజీవ్ చూపిన నిస్వార్థ నిజాయితీని సీఐ రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. నగదు తిరిగి దక్కడంతో బాధితుడు నరేంద్ర పోలీసులకు, నగదు అప్పగించిన రాజీవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# గణపవరంలో రెండు ఇళ్లలో భారీ చోరీ

## బంగారం, వెండి, నగదు అపహరణ



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, ఆగస్టు 20 :**

నాదెండ్ల: మండల పరిధిలోని గణపవరం గ్రామంలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన గాలి శ్రీనివాసరావు ఈ నెల 14న హైదరాబాద్‌లోని పిల్లల వద్దకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు, బీరువా పగులగొట్టి ఉన్నాయి. అందులోని సుమారు 14 సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితుడు గుర్తించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సాయిప్రసాద్ ఈ నెల 18న మహానందికి వెళ్లి తిరిగి రాగా, ఆయన ఇంట్లో కూడా దుండగులు చొరబడి బీరువాలోని సుమారు 2.5 కేజీల వెండి, 60 వేల నగదునుఅపహరించుకుపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వర్లు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వంకాయలపాడులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఏడుగురు అరెస్ట్.. రూ.41,700 నగదు, 7 సెల్‌ఫోన్లు, 5 బైక్‌లు స్వాధీనం**



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, ఆగస్టు 20 :**

ఎడ్లపాడు : మండలంలోని వంకాయలపాడు గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఎడ్లపాడు పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వంకాయలపాడు గ్రామ శివారులో కొందరు వ్యక్తులు రహస్యంగా కోతముక్క (పేకాట) ఆడుతున్నారనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. దీంతో పోలీసులు సంబంధిత ప్రాంతంపై ఆకస్మికంగా దాడి చేయగా, పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఈ సందర్భంగా నిందితుల వద్ద ఉన్న రూ.41,700 నగదు, 7 సెల్‌ఫోన్లు, 5 మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ పేకాట, జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# చెడుఆకర్షణలకు లోనై తప్పు చేయొద్దు

చల్లపల్లి ఎస్సై దంపనబోయిన దుర్గ ఆంజనేయులు
కొత్త మాజేరు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో చైతన్యం కార్యక్రమం



**చల్లపల్లి పెన్ పవర్ ఆగస్టు 20**

విద్యార్థులు చెడు ఆకర్షణలకు లోను కాకుండా చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్ఐ డి.దుర్గాంజనేయులు సూచించారు. మండల పరిధిలోని కొత్తమాజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చైతన్యం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ దుర్గాంజనేయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు, చదువు చెప్పే గురువులు, పెద్దలపై భక్తి, గౌరవ భావంతో మెలగాలని అన్నారు. చదువు విజ్ఞానాన్ని పెంపొందిస్తే వినయ విధేయతలు సంస్కారాన్ని నేర్పిస్తాయని అప్పుడే విలువలతో కూడిన అందమైన జీవితాన్ని గడపవచ్చని చెప్పారు. ఆకర్షణలకు లోను కాకుండా పట్టుదలతో చదువుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అత్యవసర సందర్భాల్లో 112, 1098 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందాలని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవినూతల అగ్నిప్రమాద బాధితులకు
# రూ.1.50 లక్షల ఆర్థిక సాయం





**చీరాల, పెన్ పవర్,ఆగస్టు 20:**
చీరాల మండలం దేవినూతల గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.గ్రామానికి చెందిన గోనబోయిన పెద్ద అంకయ్య, గోనబోయిన చిన్న అంకయ్య, గడ్డం చలపతిరావులకు చెందిన ఇళ్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై తీవ్ర నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి తక్షణ సహాయం అందించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆయన తనయుడు, చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ దేవినూతల గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.50 వేల చొప్పున ముగ్గురు బాధిత కుటుంబాలకు మొత్తం రూ.1.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వం, పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు హర్షణీయం



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 20**
స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షణీయమని రామన్నపేట పీఏసీఎస్ అధ్యక్షుడు మురాల ధనేష్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారని తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు బీసీల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచేందుకు చర్యలు తీసుకోవడం ద్వారా వారి రాజకీయ, సామాజిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. 'టీడీపీ అంటే బీసీల పార్టీ.. బీసీలు అంటే టీడీపీ' అనే విధంగా పార్టీ వారికి అండగా నిలుస్తోందని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో బీసీలకు తగిన ప్రాధాన్యం దక్కలేదని ధనేష్ ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిషింగ్ హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**అమరావతి, పెన్ పవర్, ఆగస్టు 20:**
చీరాల నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకురావాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అసెంబ్లీలో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులపై ఆయన ప్రశ్నించారు.ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తయితే మత్స్యకారులకు చేపల వేటతో పాటు చేపల నిల్వ, రవాణా, మార్కెటింగ్‌కు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో మత్స్యకారుల ఆదాయం పెరగడంతో పాటు వారి జీవనోపాధి మరింత మెరుగుపడే అవకాశం ఉందన్నారు.హార్బర్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా మిగిలిన పనులను వేగవంతం చేసి, మత్స్యకారులకు అవసరమైన పూర్తి స్థాయి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. చీరాల నియోజకవర్గ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు.

## బాధిత కుటుంబానికి బీజేపీ యువమోర్చా అండ

### అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 20:**
చీరాల మండలం దేవినూతల గ్రామంలో గోనబోయిన చిన్న అంకయ్యకు చెందిన ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో దగ్ధమై కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న బీజేపీ యువమోర్చా నాయకులు మానవతా దృక్పథంతో స్పందించారు.బీజేపీ యువమోర్చా నాయకులు మణి, కృష్ణార్జున బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నిత్యావసర సరుకులను అందజేశారు. అగ్నిప్రమాదంతో సర్వం కోల్పోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఆపదలో ఉన్నవారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధిత కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు కొనసాగిస్తామని యువమోర్చా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపింది.

# సి ఎం సార్ మా డబ్బులు మాకు ఇవ్వండి

- ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేసే విధానాలు ఇప్పటికైనా మానుకోవాలి.
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నాం.
- ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు ఎంతో బయట పెట్టమని ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధం అవుతుంటే,రాష్ట్ర ఆదాయం మొత్తం ఉద్యోగులకే చెల్లిస్తున్నామని చెప్పడం దేనికి సంకేతం.
- ప్రభుత్వం చేసిన మొత్తం రెవెన్యూ ఖర్చులో ఉద్యోగులకు/ పెన్షనర్స్ కు చెల్లిస్తున్న ఖర్చు మొత్తం కేవలం 37.41% మాత్రమే.
- అధికారిక గణాంకాల ప్రకారము టాక్స్ రెవెన్యూ ఆదాయంలో ఉద్యోగులకు అయ్యే ఖర్చు కేవలం 59.36% మాత్రమే.

అధికారిక గణాంకాల ప్రకారము మొత్తం రెవెన్యూ ఆదాయంలో ఆదాయంలో ఉద్యోగులకు అయ్యే ఖర్చు కేవలం 47.64 మాత్రమే.

- మేము దాచుకున్న డబ్బులు కూడా రిటైర్ అయినా మాకు చెల్లించలేదు.
- శ్వేత పత్రంలో మాకు చెల్లించాల్సిన 5 డి ఏ ల సంగతి, మధ్యంతర భృతి, పి.ఆర్సి కమిషనర్ నియామకం, అదనపు పింఛను పునరుద్ధరణ, ఎంప్లాయిస్ హెల్త్ కార్డు తదితర అంశాల గురించి ఎందుకు చెప్పలేదు?




**బాపట్ల( పెన్ పవర్) ఆగస్టు20**
బాపట్ల రెవెన్యూ భవన్ లో ఉద్యోగుల సమస్యలు మరియు ప్రభుత్వ వైఖరి పై ఏపీ జెఏసి అమరావతి ఉద్యమ కార్యాచరణ కమిటీ సమావేశమై చర్చించిన అనంతరం ఏపీ జేఏసీ అమరావతి జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ జిల్లా చైర్మన్ సి. హెచ్. సురేష్ బాబు, జిల్లా సెక్రటరీ బి. ఓంకార్, సహాధ్యక్షులు దీ వలి, మహిళా కమిటీ చైర్ పర్సన్ పి. రజని, సెక్రటరీ వాఖ. హాజరా బేగం, కోశాధికారి కె. శ్రీనివాసరావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొనటం జరిగింది.
చైర్మన్ సురేష్ మరియు సెక్రటరీ ఓంకార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంలో కోసం ఏపీ జేఏసి అమరావతి ఉద్యమ కార్యాచరణకు ప్రారంభించిన సమయం లో ప్రభుత్వం చర్చలకు పిలవడం సానుకూల పరిణామంగా భావించామని అయితే జులై 22 న మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో సుదీర్ఘంగా చర్చలు జరిపినా ఇప్పటి వరకు ఒక్క నిర్ణయాన్ని కూడా ప్రకటించకపోవడం ఉద్యోగుల్లో తీవ్ర ఆవేదన, అసంతృప్తికి కారణమైందని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వాన్ని కొత్త డిమాండ్లు అడగడం లేదని, ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యాన్ వ్యస్టోలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామే తప్ప ఉద్యోగులవి గొంతెమ్మకోర్కెలు కావని స్పష్టం చేశాడు..... ఈనెల ఆగస్టు 4 వ తేదీన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం లో ఉద్యోగులకు సంభదించిన అంశాలు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉండటం దురదృష్టకరమని... ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ఆహ్వానించదగ్గ పరిణామం. అదే సమయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలోకి విజయవంతం గా తీసుకెళతున్న ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నా ఎందుకు ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థంకావడం లేదని, కూటమి ప్రభుత్వం వారి మ్యానిఫెస్టోలో పెట్టిన మెరుగైన పీఆర్సీ అమలు, అలోవెన్స్ సెమెంట్స్, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటన,ఓపీఎస్/జీపీఎస్ విధానాన్ని పునః సమీక్ష చేసి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తామని అడిగి క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ, పెన్షన్ కార్పొరేషన్ ఏర్పాటు, కాంట్రాక్స్, బల్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం వచి రెండు సంవత్సరాలు దాటినా వేటికి స్పష్టత ఇవ్వకుండా మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల ఉద్యోగులతో సుదీర్ఘంగా చర్చించి, ఎలాంటి నిర్ణయాలు వెలువరించకుండా, కాలయాపన చేస్తూ, ఉద్యోగుల అంశాలపై సానుకూల నిర్ణయాలు వస్తాయని ఎదురుచూస్తున్న తరుణంలో ఉద్యోగులకి రాష్ట్ర ఆదాయం అంతా పోతుందని ప్రభుత్వం ప్రకటించడం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన కలుగజేసింది. గణనీయంగా తగ్గనున్న జీతభత్యాల ఖర్చు:
ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారీగా ఉద్యోగులు, పెన్షనర్లపై ఖర్చులు తగ్గనున్నాయని తెలిపారు ఇప్పటికే 2024 నుండి 2026 వరకు (2024-13643,2025--13583,2026-14095 మంది) 41,321 మంది రిటైర్ అయ్యారని, రానున్నా అయిదేళ్ళల్లో (2035 నాటికీ) ప్రతి సంవతత్సరం పదనాలుగు / పదిహేను వేల చొప్పున మొత్తం 1,51,755 మంది రిటైర్ అవుతున్నారని, తద్వారా ఇప్పుడు పొందుతూన్న జీతం ఖర్చుల్లో సగానికి పైగా ఉద్యోగులుపై ఖర్చు పడిపోతుందని తెలిపారు.
ఈ అంశాలపై ప్రభుత్వం మౌనం వీడాలి; ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక విశ్రాంత ఉద్యోగ మరియు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు కనీస ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం వెంటనే పి.ఆర్.సి కమిషనర్ నియామకాన్ని చేసి, ఐ ఆర్ ను వెంటనే ప్రకటిస్తూ, పెండింగ్ అయిదు డి ఏ లను విడుదల చేస్తూ, పాత బకాయిలు ఎంత చెల్లించాలి, ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టంగా లెక్కలు చెప్పి, మా పే స్లిప్ లలో పొందుపరచాలని, సీపీఎస్/ జీపీఎస్ విధానాన్ని పునః సమీక్ష చేసి ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని, పెన్షనర్ల కోసం అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ, పెన్షన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు తదితర ఏపీ జేఏసీ అమరావతి ప్రభుత్వానికి ఇప్పటికే తెలియజేసిన 29 అంశాలలలో ప్రధానమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28 రాష్ట్ర స్థాయి సదస్సులో ఉద్యమ శంఖారావం పూరిస్తాం ఈ నెల 28న నిర్వహించే సదస్సులో ఉద్యోగుల సమస్యలపై సమగ్రంగా చర్చిస్తామని మహిళా కమిటీ చైర్ పర్సన్ పి. రజని తెలిపారు. ఉద్యమ శంఖా రావం పూరించి, షెడ్యూలు ప్రకటిస్తామన్నారు. సదస్సులో తీసుకున్న తీర్మానాల మేరకు ఉద్యమ కార్యాచరణ వివరాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారికి నోటీసు ఇవ్వాలని, ఉద్యోగులు, పింఛనర్ల హక్కుల సాధనకు కలిసివచ్చే అన్ని ఉద్యోగసంఘాలను సంప్రదించి ఉద్యమంలో భాగస్వాములను చేయాలని తీర్మానించారు. ఉద్యమం కారణంగా ప్రజలకు ఇబ్బంది కలిగితే, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐకాస సహాధ్యకులు బి.టి.ఎలి పేర్కొ న్నారు. సమావేశంలో పలువురు ఐకాస నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలలో నవరత్నాల పేరిట నవ మోసాలు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 20,**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర ఏళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల కలిగే లబ్ధి గురించి అసెంబ్లీ సాక్షిగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ వివరించారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. సంక్షేమం అంటే కేవలం డబ్బు పంచడమే కాదని, ఒక కుటుంబానికి భరోసా కల్పించడం అని స్పష్టం చేశారు. బిడ్డల భవితకు అందించే నమ్మకంగానూ, అన్నదాతల పంటకు ధైర్యంగానూ, మహిళ ఆర్థిక స్వావలంబనగానూ ను సంక్షేమాన్ని తీసుకొచ్చామని చెప్పారు. వైసీపీ పాలనలో నవరత్నాల పేరిట నవ మోసాలు చేశారని విమర్శించారు. సంక్షేమం పేరిట సంక్షోభం తీసుకొచ్చారని తెలిపారు. ఎన్నికల్లో వాగ్దానాలను కేవలం హామీల అమలుగానే కాకుండా పరిపాలన బాధ్యతగా కూటమి ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి బాటలు వేసే విధంగా అమలు చేస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో రూ. 2 వేల పింఛన్ ను రూ.3 వేలకు పెంచేందుకు నాలుగు సంవత్సరాల సమయం పట్టిందని సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకేసారి నాలుగు వేలు పింఛన్ అందిస్తోందని తెలిపారు. ఆనాడు పింఛన్లను వాలంటీర్లతో పంపిణీ చేసి ప్రజాధనాన్ని వృథా చేస్తే ప్రస్తుతం సచివాలయ సిబ్బంది ద్వారా జవాబుదారీతనంతో ఒకటో తేదీనే ఇంటి వద్దకే అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. గత వైసీపీ పాలనలో అమ్మఒడి పేరిట విద్యార్థులను దగా చేస్తే ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా విప్లవానికి నాంది పలుకుతూ ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు తల్లికి వందనం ద్వారా అమలు చేస్తున్నామన్నారు. దీపం పథకం కింద 4. 57 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించడం,, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ ఇప్పటివరకు 87 కోట్ల మందికి లబ్ధి చేకూర్చామని తెలిపారు.

# న్యూ జీజీహెచ్ లో కలెక్టర్ . జి.లక్ష్మీశ ఆకస్మిక తనిఖీ

**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 20,**
న్యూ జీజీహెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది అందుబాటు, రోగులకు సౌకర్యాలను పరిశీలించారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్యం అందేలా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోగులు, వారి సహాయకులకు ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యంగా రోగులు, వారి బంధువులు వేచి ఉండే ప్రాంతాల్లో సీటింగ్ ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట అదనపు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, రోగులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూనియర్ డాక్టర్ల సమ్మె నేపథ్యంలో వైద్య సేవలపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడకుండా ఆసుపత్రి యంత్రాంగం తీసుకున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో అవసరమైన వైద్యం అందించడం అధికారుల ప్రథమ బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ రోగులు ఇబ్బందులు పడకూడదని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రఘునందన్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా. జె.సుమన్ తదితరులు ఉన్నారు.



## 22ఏ 1సీ, టిడ్కో గృహాలు మంజూరుకాని
## లబ్ధిదారుల సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : ప్రత్తిపాటి

- దేవాదాయ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలి
- చిలకలూరిపేట సహా, రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు మంజూరు కాని టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేయాలి
- అసెంబ్లీ జీరో అవర్లో రెండు ప్రధాన సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 20 :**
22ఏ సమస్య పరిష్కారం ప్రజలకు అత్యంత కీలకమని, అన్నివర్గాల ప్రజలు ఈ సమస్యవల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రభుత్వం తక్షణమే సమస్య పరిస్కారంపై దృష్టి పెట్టాలని, అదేవిధంగా టిడ్కో గృహాలు మంజూరు కాని లబ్ధిదారుల ఇబ్బందుల్ని వెంటనే పరిష్కరించి,.. లక్షలాది కుటుంబాలకు న్యాయంచేయాల్సిన బాధ్యత, ప్రజా ప్రభుత్వంపై ఉందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.గురువారం ఆయన అసెంబ్లీలో జీరో అవర్లో 22ఏ భూముల సమస్య, టిడ్కో గృహాల అంశంపై మాట్లాడారు. ఈ రెండు సమస్యలపై ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఇవి అగ్రస్థానంలో ఉంటాయని ప్రభుత్వానికి విన్నవించారు.

**22ఏ 1సీ సమస్యకు అనుబంధంగా అనేక ప్రజా సమస్యలు ముడి పడి ఉన్నాయి..**

22 ఏ 1సీ సమస్యతో రాష్ట్రంలో 5 లక్షల మంది ఇబ్బంది పడుతుంటే, చిలకలూరిపేట పట్టణంలో 20వేల మంది సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. 22ఏ 1సీ సమస్య పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీనిపై తక్షణమే దేవాదాయ, రెవెన్యూ శాఖలు దృష్టి సారించాలని ప్రత్తిపాటి సూచించారు. రెవెన్యూ సమస్యలు చాలా వరకు పరిష్కారమయ్యాయని, కానీ భూమి తక్కువ, బాధితులు ఎక్కువ ఉన్న 22ఏ 1సీ సమస్య మాత్రం కొరకరాని కొయ్యగా తయారైందన్నారు. ఈ సమస్యతో ముడిపడి ప్రజలకు అనేక ఆర్థిక, ఇతర సమస్యలు ఉన్నాయని, వాటివల్ల వారు పడుతున్న వేదన మాటల్లో చెప్పలేనిదని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. 2013లో వెలువడిన సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, 2014లో నాటి టీడీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం దిశగా కృషి చేసిందన్నారు. కానీ ఇప్పటికీ కొన్ని వివాదాలు అపరిష్కృతంగానే ఉన్నందున కూటమిప్రభుత్వం సమస్య పరిష్కారం దిశగా వెంటనే అడుగులు వేయాలన్నారు.

**ఇళ్లు మంజూరు కాని టిడ్కోలబ్ధిదారుల సొమ్ము తిరిగివ్వాలి...**

ఆగస్ట్ వచ్చినా రెండోదశ టిడ్కోఇళ్ల కేటాయింపు పూర్తి కాలేదని, డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు 8 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వీలైనంత త్వరగా టిడ్కో గృహ సముదాయంలో నివాసముండేవారికి అవసరమైన మౌలిక వసతుల్ని వేగంగా పూర్తి చేయాలని ప్రత్తిపాటి కోరారు. పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దుకాణ సముదాయాలు, శ్మశానాల వంటివి ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. అలానే లక్ష రూపాయలు, 50 వేలు చెల్లించిన వారికి ఇళ్లు మంజూరు కాలేదని, వారికి ఇళ్లు ఇవ్వడమో.. లేదా డబ్బులు తిరిగివ్వడమో చేయాలని ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేటలో ఇళ్లు మంజూరు కాని వారికి రూ.కోటి వరకు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని, దీని పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని ప్రత్తిపాటి సభాముఖంగా విజ్ఞప్తి చేశారు.